ఆదివారం
నవ సాంకేతికాలకు వేదిక
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

వార్త న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి
DOWNLOAD
: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

15-10-2025,బుధవారం




## రాష్ట్రానికి గూగుల్ రావడం మనకు గర్వం: మంత్రి లోకేశ్

**విశాఖ, అక్టోబర్15:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గూగుల్ వంటి దిగ్గజ సంస్థను ఆకర్షించడం రాష్ట్ర ప్రభుత్వ సామూహిక కృషి ఫలితమని రాష్ట్ర ఐటీ,విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం,విశాఖలో ఏర్పాటు చేయబోయే గూగుల్ డేటా సెంటర్ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో జరుగుతున్నది.ఇది భారతదేశంలో ఒకే సంస్థ ద్వారా వచ్చిన అతిపెద్ద విదేశీ పెట్టుబడి అవుతుందని ఆయన తెలిపారు.ఈ ప్రాజెక్ట్ ద్వారా రాష్ట్రంలో ప్రత్యక్ష, పరోక్షంగా సుమారు 1,88,000 ఉద్యోగావకాశాలు ఏర్పడుతాయని,రాబోయే ఐదేళ్లలో స్థానిక ఆర్థిక వ్యవస్థపై దాదాపు రూ.48,000 కోట్ల సానుకూల ప్రభావం చూపుతుందని లోకేశ్ పేర్కొన్నారు.మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ నిర్మాణం రాష్ట్రానికి కొత్త దిశ చూపినట్లే, గూగుల్ విశాఖ కూడా రాష్ట్ర రూపాన్ని మార్చబోతోంది" అని ఆయన అన్నారు.మంత్రి లోకేశ్ తెలిపారు,ఈ భారీ పెట్టుబడిని సాధించడంలో ముఖ్యంగా సీఎం చంద్రబాబు దార్శనికత,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సమిష్టి కృషి కీలకమని.కేంద్ర ప్రభుత్వ విధానాలలో >>2

## వైద్యశాఖకు రూ.500 కోట్లు విడుదల

.తక్షణమే రూ.500 కోట్ల నిధులను విడుదల చేయాలని వైద్యారోగ్య శాఖకు ఆదేశాలు జారీ చేశారు.

.ప్రతి ఆస్పత్రి శుభ్రత, పరికరాల లభ్యత, వైద్యుల హాజరుపై కఠినమైన పర్యవేక్షణ ఉండాలని సూచించారు.

.సీఎం రేవంత్ రెడ్డి ఇవాళ హన్మకొండలో పర్యటించనున్నారు.



**హైదరాబాద్,అక్టోబర్15:** తెలంగాణ రాష్ట్రంలో వైద్యసేవల నాణ్యతను మెరుగుపరచేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఆస్పత్రుల స్థితిగతులను సమీక్షిస్తూ,వాటిని ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ దిశగా తక్షణమే రూ.500 కోట్ల నిధులను విడుదల చేయాలని వైద్యారోగ్య శాఖకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సమీక్ష సమావేశంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ,ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాసరాజ్,ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.రేవంత్ స్పష్టంగా పేర్కొంటూ ప్రజలకు అందించే వైద్య సేవల్లో ఎక్కడా లోపం ఉండకూడదని,ప్రతి ఆస్పత్రి శుభ్రత,పరికరాల లభ్యత,వైద్యుల హాజరుపై కఠినమైన పర్యవేక్షణ ఉండాలని సూచించారు.ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వ ఆస్పత్రులు సాధారణ ప్రజల ప్రాణాధారమని గుర్తుచేశారు.అవిప్రైవేటు ఆస్పత్రుల స్థాయిలోసేవలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.ప్రతి జిల్లాలో ఉన్న టిమ్స్ ఆస్పత్రులు,కొత్తగా నిర్మాణంలో ఉన్న వైద్య కళాశాలల పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.వాటినిర్మాణ వ్యయాలు,మౌలికవసతులు,వైద్యసిబ్బందిని యామకాలపై కూడా ఆయన ఆరా తీశారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం.అందుకు అవసరమైన నిధులు అందించడంలో ఎలాంటి ఆలస్యం ఉండదు"అని సీఎం స్పష్టం చేశారు.ఇదిలా ఉండగా,సీఎం రేవంత్ రెడ్డి ఇవాళ హన్మకొండలో పర్యటించనున్నారు. అక్కడ వైద్య మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రాజెక్టులను పరిశీలించనున్నారు. ఆయన పర్యటన సందర్భంగా స్థానిక ప్రజా ప్రతినిధులతో,అధికారులు,వైద్య సిబ్బందితో భేటీ కానున్నారు.ఆరోగ్యరంగ సంస్కరణలపై సీఎం తీసుకున్న ఈ దృఢ నిర్ణయాలు రాష్ట్రంలో ప్రభుత్వ వైద్యసేవలకు కొత్త ఊపునిస్తాయని,రాబోయే రోజుల్లో ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందుబాటులోకి వస్తాయని అధికారులు విశ్వసిస్తున్నారు.

## భారతదేశంలో బంగారం, వెండి ధరలు చరిత్ర సృష్టిస్తున్నాయి.



**న్యూఢిల్లీ, అక్టోబర్15:** భారతదేశంలో బంగారం ధరలు మరొకసారి చరిత్రసృష్టిస్తున్నాయి.ఆగస్టు నుండి బంగారం ధరలు ప్రతివారం మూడు నుండి నాలుగు సార్లు కొత్త రికార్డులు సృష్టిస్తూ, ఆకాశాన్నంటుతున్నాయి.అక్టోబర్14 (మంగళవారం)నాటికి,వరుసగా రెండో రోజూ బంగారం ధరలు ఆల్‌టైమ్‌హైనితాకాయి.అంతర్జాతీయంగా పెరుగుతున్న జియోపాలిటికల్ ఉద్రిక్తతలు,అమెరికాచైనా వాణిజ్య యుద్ధం ప్రభావం,అలాగే అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్ పెట్టుబడిదారుల నమ్మకంపై దెబ్బతీస్తున్నాయి.ఈ నేపథ్యంలో అక్టోబర్ 15 (బుధవారం) న బంగారం,వెండి ధరలకదలికల పై అందరిచూపు పడింది.భారత దేశంలో బంగారం ధరల నిరంతర పెరుగుదల అంతర్జాతీయ మార్కెట్‌లోనూ గోల్డ్‌రేట్ల పెరుగుదలతో సమాంతరంగా కొనసాగుతోంది పెట్టుబడిదారులు భద్రతా ద్రవ్యంగా బంగారాన్ని ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు.బంగారం ధరలు 24 క్యారెట్ బంగారం ధర గ్రాముకు 295 పెరిగి12,835 చేరింది.22 క్యారెట్ బంగారంధర గ్రాముకు 270 పెరిగి 11,765కు చేరింది.18 క్యారెట్ బంగారం ధర గ్రాముకు 221 పెరిగి 9,626కు చేరింది.వెండి ధరలు మంగళవారం వెండి ధరలు కూడా గణనీయంగా పెరిగాయి.గ్రాముకు189,కిలోకు 1,89,000 చేరాయి.పరిశ్రమల నుంచి పెరిగిన డిమాండ్, సరఫరా లోటు కారణంగా వెండి ర్యాలీ కొనసాగుతోంది.

## రూ.212 కోట్లతో అమరావతిలో రాజ్ భవన్

**విజయవాడ, అక్టోబర్15:**ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో కొత్త రాజభవన్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.మొత్తం రూ.212 కోట్ల వ్యయంతో గవర్నర్ రెసిడెన్స్ కాంప్లెక్స్‌ను నిర్మించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.ఈ మేరకు నిధుల కేటాయింపు, ప్రణాళికా ఆమోదం కోసం ప్రత్యేక జీఓను విడుదల చేసింది.అమరావతి అభివృద్ధిలో భాగంగా ఈ ప్రాజెక్ట్‌కు అత్యంత ప్రాధాన్యం ఇవ్వబడింది. రాష్ట్ర గవర్నర్‌కు శాశ్వత నివాసం,పరిపాలనా సదుపాయాలు,భద్రతా ఏర్పాట్లు సమగ్రంగా ఉండే విధంగా ఈ కాంప్లెక్స్‌ను రూపకల్పన చేశారు.ప్రభుత్వ వివరాల ప్రకారం, కొత్త రాజభవన్ సముదాయంలో గవర్నర్ మాన్షన్, దర్బార్ హాల్, గవర్నర్ ఆఫీస్‌బ్లాక్, అలాగే రెండుగెస్ట్ హౌసులుఏర్పాటుచేయబడతాయి.అదనంగా,6 మంది సీనియర్ స్టాఫ్, 12 మంది జూనియర్ స్టాఫ్, మరియు 40 మంది సపోర్టింగ్ సిబ్బందికి వసతి గృహాలు (క్వార్టర్స్) నిర్మించనున్నారు.భద్రతా సిబ్బందికి ప్రత్యేకంగా 20 రూముల బ్యారెక్స్,మరియు 144మందిసిబ్బందికి అకామిడేషన్ యూనిట్లు కూడా ఉండనున్నాయి.మొత్తం ప్రాజెక్ట్ ఆర్కిటెక్చర్ అమరావతి నగరశిల్పకళ,సాంప్రదాయ గౌరవాన్ని ప్రతిబింబించేలా రూపొందించబడింది.



భద్రతా అంశాలను దృష్టిలో ఉంచుకుని రాజభవన్ పరిసరాల్లో 4 వైపులా సెంట్రీపోస్టులు ఏర్పాటుచేయనున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి.అమరావతిలో శాసన,కార్యనిర్వాహక,న్యాయపరిపాలనా కేంద్రాలతర్వాత రాజభవన్ నిర్మాణం రాష్ట్ర రాజధానిగా నగరానికి పూర్తి రూపు ఇస్తుందని నిపుణులు భావిస్తున్నారు. ఈ కాంప్లెక్స్ పూర్తయిన తర్వాత రాష్ట్ర గవర్నర్ కార్యాలయ కార్యకలాపాలు పూర్తిగా అమరావతికి మారనున్నాయి. కొత్త రాజభవన్ నిర్మాణం ఆంధ్రప్రదేశ్ పరిపాలనా స్వయం సమృద్ధికి మరో కీలక అడుగుగా పరిగణించబడుతోంది.

## శ్రీశైలంలో హైఅలర్ట్.. రాకపోకలపై ఆంక్షలు

**శ్రీశైలం,అక్టోబర్15:**శ్రీశైలంలో రేపు ప్రధానమంత్రి నరేంద్రమోదీ దర్శనానికి రానున్నారు.ఈ పుణ్య క్షేత్రం దేశవ్యాప్తంగా శైవభక్తులకు అత్యంత పవిత్రమైన స్థలం కావడంతో,ప్రధాని పర్యటనను పురస్కరించుకుని అధికార యంత్రాంగం భారీ ఏర్పాట్లు చేపట్టింది.ప్రధాని రావడంతో శ్రీశైల దేవస్థానం పరిసరాల్లో భద్రతా చర్యలు మరింత బలపరచబడ్డాయి.జిల్లా అధికారులు,దేవస్థానం ఈఓ,పోలీసుఅధికారులు సమన్వయంతో ప్రధాని పర్యటన కార్యక్రమాన్ని తుది స్థాయికి చేర్చారు. ప్రధాని మోదీ శ్రీ మల్లికార్జున స్వామి,భ్రమరాంబ అమ్మవార్లను దర్శించుకుని,ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా భద్రతా విభాగం మొత్తం ప్రాంతాన్ని మూడు రింగుల్లో విభజించి,సుమారు 1800 మంది పోలీసులు, సిబ్బందిని మోహరించారు.ఆధ్వర్యంలో ప్రత్యేక



క్విక్ రెస్పాన్స్ టీములు, బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌లు సిద్ధంగా ఉంచారు. ప్రతి వీధి, ప్రధాన మార్గం,దేవాలయ పరిసరాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి పర్యవేక్షణ చేపట్టారు.అలాగే ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రత్యేక మార్గదర్శకాలు >>2

## గుండె పోటుతో గోవా మాజీ సీఎం మృతి..



**పనాజీ,అక్టోబర్15:** గోవా రాష్ట్రానికి చెందిన సీనియర్ నేత, వ్యవసాయ శాఖ మంత్రి మరియు మాజీ ముఖ్యమంత్రి రవినాయక్ గుండెపోటుతో అకస్మాత్తుగా కన్నుమూశారు.ఆయన కుటుంబ సభ్యులు అందించిన సమాచారం ప్రకారం,హఠాత్తుగా గుండెపోటు రావడంతో ఆయన తుదిశ్వాస విడిచారు.నాలుగు దశాబ్దాలుగా గోవా రాజకీయాల్లో సుదీర్ఘమైన సేవలందించిన ఆయన మరణంతో రాష్ట్రంలో తీవ్ర విషాదం నెలకొంది.ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఈవార్తపై దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ,రవినాయక్‌జీ అనుభవజ్ఞుడైన నాయకుడు. ప్రజలకోసం నిరంతరం పనిచేసినవ్యక్తి.ముఖ్యంగా అణగారిన వర్గాల అభివృద్ధికి ఆయన చేసిన కృషి గుర్తుండిపోతుంది.ఈవిషాద సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢసాను భూతి తెలియ జేస్తున్నాను"అంటూ సోషల్ మీడియా వేదికగా నివాళులర్పించారు.రవి నాయక్ తన రాజకీయ ప్రస్థానాన్ని 1980లలో మహారాష్ట్రవాది గోమంతక్ పార్టీ (ఎంజీపీ)లో ప్రారంభించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరి కీలక నేతగా ఎదిగి, 1991 మరియు 1994లో రెండు సార్లు గోవా ముఖ్యమంత్రిగా సేవలందించారు.అలాగే, 1998-1999 మధ్యలో లోక్‌సభ సభ్యుడిగానూ పనిచేశారు.2022 గోవా అసెంబ్లీ >>2

## జగన్ ఆస్తుల వివాదం: ఎన్‌సీఎల్‌ఏటీ తాజా నిర్ణయం



**విజయవాడ,అక్టోబర్15:**ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆస్తుల వివాదంపై చెన్నై జాతీయ కంపెనీ లా అప్పీలేట్ ట్రైబ్యునల్ (ఎన్‌సీఎల్‌ఏటీ) తాజా ఆదేశాలు జారీ చేసింది. జగన్,ఆయన భార్య వై.భారతి,తల్లి వై.విజయమ్మల పేర్లలో నమోదైన సరస్వతి పవర్ అండ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ షేర్ల వ్యవహారంలో ఈ కీలక పరిణామం చోటుచేసుకుంది.చెన్నై ఎన్‌సీఎల్‌ఏటీ (విదిలిగి) బెంచ్,ప్రస్తుతం ఉన్న షేర్ హోల్డింగ్ స్థితిని కొనసాగించాలని ఆదేశించింది.వైఎస్ విజయమ్మకు ఉన్న 99.75 శాతం వాటా అలాగే కొనసాగాలని స్పష్టం చేసింది.షేర్ల బదిలీ లేదా వాటాల మార్పు వంటి చర్యలకు పాల్పడరాదని ఇరు పక్షాలకు ఆదేశాలు జారీ చేసింది.వైఎస్ జగన్ తరఫు న్యాయవాది,"ఎన్‌సీఎల్‌టీ ఆదేశాల అమలుపై ఎటువంటి ధిక్కరణ చర్యలు చేపట్టమని"ఇచ్చిన హామీని ట్రైబ్యునల్ రికార్డులో చేర్చింది.హైదరాబాద్ ఎన్‌సీఎల్‌టీ తీర్పు పై సవాల్ ఇటీవల హైదరాబాద్ ఎన్‌సఎల్‌టీ బెంచ్‌జగన్‌కు అనుకూలంగా తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే.ఆ తీర్పులో,కంపెనీ షేర్లబదిలీ చట్టవిరుద్ధమని పేర్కొని,జగన్,భారతి,విజయమ్మలకు షేర్‌హోల్డర్ హక్కులను పునరుద్ధరించాలని ఆదేశించింది.ఈ నిర్ణయాన్ని సరస్వతి పవర్‌అండ్ ఇండస్ట్రీస్ కంపెనీ,వైఎస్ విజయమ్మ వేర్వేరుగా సవాలు చేస్తూ చెన్నై ఎన్‌సీఎల్‌ఏటీని ఆశ్రయించారు.విచారణ అనంతరం చెన్నై ఎన్‌సీఎల్‌ఏటీ,ఇరుపక్షాలు తదుపరి విచారణ వరకు తమ షేర్‌హోల్డర్ హక్కులను వినియోగించకూడదు" అని స్పష్టంగా పేర్కొంది.ఈ ఆదేశాల ఫలితంగా, ప్రస్తుతం జగన్ కుటుంబానికి లభించిన హక్కులు తాత్కాలికంగా నిలిపివేయబడ్డాయి.




## విద్యార్థులకు దీపావళి సెలవులు పొడిగింపు!

**హైదరాబాద్,అక్టోబర్15:**ఈ నెల దేశవ్యాప్తంగా పండుగలతో నిండి ఉంది.అక్టోబర్ లో దసరా, దీపావళి,ఛత్ వంటి ప్రధాన పండుగలు జరుపుకోబడతాయి.దీని నేపథ్యంలో పలు రాష్ట్రాలు పాఠశాలలకు సెలవులు ప్రకటించడం ప్రారంభించాయి.తెలుగు రాష్ట్రాలే కాకుండా హర్యానా, ఉత్తరప్రదేశ్,ఢిల్లీ,రాజస్థాన్ లో దీపావళి, బీహార్ లో ఛత్ పండుగల కోసం సెలవులు ఉంటాయి. తెలుగురాష్ట్రాల్లో దీపావళికి ఒకే రోజు అధికారిక సెలవు ఉండగా,ఈసారి అది ఆదివారం కలిసింది.దాంతో రెండురోజులు సెలవులు వస్తాయి.అదనంగా,తెలంగాణ విద్యార్థులు, ఉద్యోగులకు మరోసెలవు కూడా కలిసే అవకాశం ఉంది. ఫలితంగా దీపావళి హాలిడేస్ మూడురోజులకు పెరగవచ్చు.శనివారం చాలా పాఠశాలలు మూసి ఉండే అవకాశం ఉంది.అంతేకాదు,తెలంగాణలో బిసి సంఘాలు తమ రిజర్వేషన్ల హక్కుల కోసం పోరాటం ఉధృతం చేయడానికిశనివారంబంద్కు పిలుపునిచ్చాయి.వీటిని పరిగణలోకి తీసుకుంటే, తెలుగు రాష్ట్రాల్లో దీపావళి సెలవులు తొమ్మిది వారాంతం వరకు కొనసాగే అవకాశం >>2

## చైనాకు అమెరికా రహస్యాలు చేస్తున్న వ్యక్తి అరెస్ట్


**న్యూఢిల్లీ,అక్టోబర్15:** భారత సంతతికి చెందిన ఆష్లే టెల్లీస్.డిపార్ట్మెంట్ ఆఫ్ వార్ లో కాంట్రాక్టర్ గా పని చేశారు.ప్రస్తుతం ఈయన వయసు 64 ఏళ్ళు.అయితే ఈయనపై ఇప్పుడు దేశ ద్రోహ అభియోగాలు మోపబడ్డాయి. యూఎస్ న్యాయ వాది లిండ్సే హాలిగన్ ఒక పత్రికా ప్రకటనలో ఆష్లేపైఉన్న అభియోగాలను ప్రకటించారు.2001 నుంయి అమెరికా రక్షణ విభాగంలో పని చేస్తున్న ఆష్లే..అమెరికాకు సంబంధించిన సమాచారాన్ని తన దగ్గర చట్టవిరుద్ధంగా ఉంచుకున్నాయనే ఆరోపణలు వచ్చాయి.దీంతో ఆయన ఇళ్ళల్లో సోదాలు చేయగా..సీక్రెట్ టాప్ సీక్రెట్ అని ఉన్న వెయ్యికి పైగా పత్రాలు దొరికాయి.కొన్ని ఏళ్ళుగా ఆయన చైనా ప్రతినిధులతో రహస్య సమావేశాలు దీంతో పాటూ రీసెంట్ గా ప్రభుత్వ శాఖలో పని



చేస్తున్న తన సహోద్యోగినిని రహస్య పత్రాలకు సంబంధించిన ప్రింట్లు ఇవ్వమని వేధించినట్లుగా కూడా తెలుస్తోంది.యూఎస్ ఎయిర్‌ఫోర్స్‌లోని సైనిక సామర్థ్యాలకు సంబంధించిన పత్రాలను ప్రింట్‌చేసినట్లు ఫెడరల్ అధికారులు >>2

## ధోనీ పరువు నష్టం దావాలో కీలక మలుపు

**న్యూఢిల్లీ, అక్టోబర్15:**భారత క్రికెట్ చరిత్రలో అత్యంత విజయవంతమైన కెప్టెన్‌లలో ఒకరైన మహేంద్ర సింగ్ ధోనీ మళ్లీ ఒకసారి వార్తల్లో నిలిచారు. అయితే ఈసారి కారణం క్రికెట్ కాదు, ఆయన దాఖలు చేసిన పరువు నష్టం దావా కేసు.రూ.100 కోట్ల విలువైన ఈ దావా కేసులో మద్రాసు హైకోర్టు తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది.ఈ కేసులో రిటైర్డ్ ఐపీఎస్ అధికారి జి. సంపత్‌కుమార్ దాఖలుచేసిన అప్పీల్‌పై విచారణ పూర్తి చేసిన న్యాయస్థానం, మంగళవారం తన తీర్పును రిజర్వ్‌లో ఉంచింది.దీంతో ఈ వివాదంలో త్వరలోనే ఒకకొలిక్కి వచ్చే అవకాశం కనిపిస్తోంది.2014లో ఐపీఎల్ బెట్టింగ్, స్పాట్ ఫిక్సింగ్ కుంభకోణంలో తన పేరును అనవసరంగా ప్రస్తావించారని ఆరోపిస్తూ ధోనీమద్రాసు హైకోర్టును ఆశ్రయించాడు.అప్పటి ఐపీఎస్ అధికారి సంపత్‌కుమార్ పైనా,జీమీడియా కార్పొరేషన్,జర్నలిస్ట్ సుధీర్ చౌదరి,న్యూస్ నేషన్‌నెట్‌వర్క్‌లపైనా రూ.100కోట్ల పరువు నష్టం దావా వేశాడు.అయితే,ఈ దావాను కొట్టివేయాలని కోరుతూ సంపత్ కుమార్ 2021లో ఒక పిటిషన్ దాఖలు చేశారు.విచారణ ప్రారంభమయ్యే ముందు ఈ పిటిషన్ దావా వేసిన



ఏడేళ్ల తర్వాత, విచారణ ప్రారంభమయ్యే ముందు ఈ పిటిషన్ వేయడాన్ని తప్పుబట్టిన సింగిల్ జడ్జి జస్టిస్ ఎన్.శేషసాయి,2021 డిసెంబర్ 9న దానిని కొట్టివేశారు. న్యాయ ప్రక్రియను ఆలస్యం చేసేందుకే ఇలాంటి పిటిషన్లు దాఖలు చేస్తున్నారని ఆనాడు న్యాయమూర్తి వ్యాఖ్యానించారు.శాఖాపరమైన విచారణలో తనకు క్లీన్‌చిట్ లభించిందన్న వాదన, కేసు విచారణలో ఒక రక్షణగా ఉపయోగపడుతుందే తప్ప,దావాను పూర్తిగా కొట్టివేయడానికి అది కారణం కాదని స్పష్టం చేశారు.అయితే,సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ సంపత్ కుమార్ తాజాగా డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించారు. >>2

## శ్రీశైలంలో హైఅలర్ట్.. రాకపోకలపై ఆంక్షలు

>> జారీ చేశారు. ప్రధాని మోదీ కదలికల సమయంలో ఎవరూ ఆ ప్రాంతంలో అనుమతి లేకుండా ప్రవేశించకూడదని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. రేపు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు శ్రీశైలం ప్రాంతంలో వాహన రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేయనున్నారు. భక్తులు, స్థానికులు ఈ సమయాల్లో తమ ప్రయాణ ప్రణాళికలను మార్చుకోవాలని జిల్లా కలెక్టర్, ఎస్పీ సూచించారు. అవసరమైనప్పుడు మాత్రమే అత్యవసర వాహనాలకు అనుమతి ఇస్తారని తెలిపారు. భక్తులు సహకరించి, పర్యటనసాఫీగా సాగేందుకు అధికారులు అందరికీ విజ్ఞప్తి చేశారు. ప్రధాని మోదీ దర్శనంతో శ్రీశైల పుణ్యక్షేత్రం మరోసారి జాతీయ స్థాయిలో విశేష ప్రాధాన్యం పొందనుంది.

## గుండె పోటుతో గోవా మాజీ సీఎం మృతి..

>> ఎన్నికలకు ముందు బీజేపీలో చేరిన ఆయన, ప్రమోద్ సావంత్ మంత్రివర్గంలో వ్యవసాయ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఆయన ప్రజలతో మమేకమైన నడవడి, వినయంతో కూడిన నాయకత్వం గోవా రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపును తెచ్చింది. బడుగు బలహీన వర్గాల సాధికారత కోసం పనిచేసిన నాయకుడిగా ఆయనకు ప్రజల్లో విశేష గౌరవం ఉంది.

## ధోనీ పరువు నష్టం దావాలో కీలక మలుపు

>> ఈ ఏడాది ఆగస్టు 11న ఈ కేసు విచారణ ప్రారంభం కావడంతో, ఆయన ఈ అప్పీల్‌ను దాఖలు చేశారు. మంగళవారం జస్టిస్ ఎస్.ఎం. సుబ్రమణియం, జస్టిస్ ఎం. జోతిరామన్లతో కూడిన ధర్మాసనం ఇరుపక్షాల వాదనలను విన్నది. ధోనీ తరఫున సీనియర్ న్యాయవాది పి.ఆర్. రామన్, సంపత్ కుమార్ తరఫున న్యాయవాది ఆర్.సి.పాల్ కనగరాజ్ తమ వాదనలు వినిపించారు. వాదనలు ముగియడంతో, ధర్మాసనం ఈ అప్పీల్‌పై తుది తీర్పును రిజర్వు చేస్తున్నట్లు ప్రకటించింది.

## చైనాకు అమెరికా రహస్యాలు చేస్తున్న వ్యక్తి అరెస్ట్

>> చెబుతున్నారు. ఇవన్నీఒక ఎత్తైతే..తను సేకరించిన సమాచారాన్ని అంతటినీ ఆష్లే చైనాకు చేరవేస్తున్నారనేది ప్రధాన ఆరోపణ. కొన్ని ఏళ్ళుగా ఆయన చైనా ప్రతినిధులతో రహస్య సమావేశాలు జరిపాడని చెబుతున్నారు. దోషి అని తేలితే.10 ఏళ్ల వరకు జైలు శిక్ష 2022తో పాటు 2023 ఏప్రిల్ 11న బీజింగ్ అధికారులతో జరిగిన విందులోను పాల్గొన్నట్లు తెలిపారు. ఈ మధ్య కాలంలో కూడా ఇలాంటి భేటీ ఒకటి జరిగిందని. అందులో చైనా అధికారుల నుంచి ఆష్లేకు గిఫ్ట్ గా క్యాష్ బ్యాగ్ కూడా లభించిందని అధికారులు చెబుతున్నారు. ఇవన్నీ పక్కా ఆధారాలతో దొరకడంతో ఆష్లేను అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసు ప్రస్తుతం దర్యాప్తులో ఉంది. ఇందులో కనుక ఆష్లే దోషి అని తేలితే.10 ఏళ్ల వరకు జైలు శిక్ష పడటంతో పాటు 2,50,000 డాలర్ల జరిమానా పడనుంది.

## విద్యార్థులకు దీపావళి సెలవులు పొడిగింపు!

>> ఉంది. విద్యార్థులు, ఉద్యోగులు దీపావళి వేడుకలను సౌకర్యంగా జరుపుకునేలా, పాఠశాలలు, కార్యాలయాలు ముందస్తుగా సెలవుల షెడ్యూల్‌ను ప్రకటించడం కొనసాగుతోంది. అందువల్ల అందరి కోసం పండుగల సమయంలో తనిఖీలు, రద్దులు, ట్రావెల్ ప్లాన్లను ముందే సిద్ధం చేసుకోవడం అవసరం.

## రాష్ట్రానికి గూగుల్ రావడం మనకు గర్వం: మంత్రి లోకేశ్

>> అవసరమైన సవరణలు, ప్రధాని మోదీ మరియు ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ సహకారం కూడా ఈ ప్రాజెక్ట్‌ను ముందుకు తీసుకువచ్చాయని ఆయన గుర్తుచేశారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ మరియు పెట్టుబడులకు అనుకూల వాతావరణం కూడా ప్రధాన కారణమని వివరించారు. గత వైసీపీ ప్రభుత్వంపై విమర్శలు లోకేశ్ గత వైసీపీ పాలనలో రాష్ట్రం పెట్టుబడులకు అడ్డుపడినదని, గూగుల్ రాకుండా ప్రయత్నించిన వైసీపీ నేతల చర్యలపై దృష్టిపెట్టారు. ఆయన చెప్పారు, మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 17 నెలల్లోనే ఏపీని పెట్టుబడులకు అనుకూల ప్రాంతంగా మార్చాము. 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంతో మేము కృషి చేస్తున్నాం. రాబోయే రోజుల్లో ప్రతి వారం కొత్త ప్రాజెక్ట్ ప్రకటన చేస్తాం" అని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

## భారత్ సాయం మాకు అవసరం: ఆర్థిక మంత్రి



వాషింగ్టన్, అక్టోబర్15: ప్రపంచంలోనే అరుదైన ఖనిజాల విషయంలో చైనా పోకడను అమెరికా తప్పుబట్టింది. చైనాలో దొరికే ఈఅరుదైన ఖనిజాలపై అక్కడి ప్రభుత్వం కట్టడిచేస్తోందని, తద్వారా ప్రపంచ దేశాలపై ఆధిపత్యం చెలాయించేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించింది. ఈ ధోరణిని అమెరికా సహించబోదని ఆ దేశ ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ స్పష్టం చేశారు. ఈ విషయంలో చైనాను ఎదుర్కోవాలంటే తమకు భారత్‌సహాయం కావాల్సిందేనని ఆయన పేర్కొన్నారు. రష్యా నుంచి చమురు దిగుమతుల వ్యవహారంలో భారత్‌పై అమెరికా భారీగా పన్నులువిధించినప్పటికీ, చైనా విషయంలో మాత్రం భారత్ తమకు సహాయం చేయాలని అమెరికా కోరడం గమనార్హం. ఖనిజాల ఎగుమతిపై చైనా నియంత్రణ అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ ఇటీవల ఫాక్స్ న్యూస్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, ప్రపంచంలో మరెక్కడా లభించని అరుదైన ఖనిజాల ఎగుమతిపై చైనా ఇటీవల నియంత్రణ విధించిందని చెప్పారు. విదేశీ కంపెనీలు వాటిని దిగుమతి చేసుకోవాలంటే చైనా ప్రభుత్వ అనుమతి తీసుకోవాలనే షరతు విధించిందని అన్నారు. ఇది ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ప్రత్యక్ష సవాలేనని బీజింగ్‌పై ఆయన విమర్శలు గుప్పించారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై చైనా గురి ఇది చైనాకు, ప్రపంచ దేశాలకు మధ్య నెలకొన్న పోటీ. ప్రపంచ పంపిణీ వ్యవస్థలపై చైనా గురిపెట్టింది"అని ఆయన మండిపడ్డారు. బీజింగ్ దూకుడును అమెరికా అడ్డుకుంటుందన్నారు. ఇందుకోసం భారత్‌తోపాటు ఐరోపా దేశాల మద్దతు కూడా తమకుకావాలని ఆయనవెల్లడించారు. అమెరికా ప్రపంచ శాంతిని కోరుకుంటుంటే, చైనా మాత్రం ఆర్థిక యుద్ధం చేస్తోందని స్కాట్ బెసెంట్ దుయ్యబట్టారు.

## యూఎన్‌హెచ్‌ఆర్‌సీ ఏడోసారి ఎంపికైన భారత్





వాషింగ్టన్, అక్టోబర్15: ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలికి ఏడో సారి భారత్ ఎన్నికైంది. 2026 నుంచి 2028 వరకు యూఎన్‌హెచ్‌ఆర్‌సీ సభ్యదేశంగా భారత్ కొనసాగనున్నది. జెనీవాలోని ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలికి ఏడో సారి భారత్ ఎన్నికైంది. మంగళవారం ఎన్నికల ఫలితాలను ప్రకటించారు. భారత్‌కు చెందిన మూడేళ్ల కాలపరిమితి 2026 జనవరి ఒకటో తేదీ నుంచి ప్రారంభంకానున్నట్లు యూఎన్‌హెచ్‌ఆర్‌సీ తన సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నది. యూఎన్‌హెచ్‌ఆర్‌సీ అంటే ప్రపంచవ్యాప్తంగా మానవహక్కుల పరిరక్షణ, హక్కుల మావబావాలను పర్యవేక్షించు, నివారించే సంస్థ. ఈ మండలి 47 సభ్య దేశాలుగా ఉండి, సభ్యులను గీవి జనరల్ అసెంబ్లీ ద్వారా ఎన్నిక చేస్తుంది. ప్రతి సభ్యుని పదవీకాలం మూడు సంవత్సరములు ఉంటుంది. సభ్య దేశాలు ప్రాంతీయ సమీకరణ ఆధారంగా న్యాయసంబంధ సీట్లు కేటాయించబడతాయి. యూఎన్ భారత ప్రతినిధి పర్వతనేని హరీశ్ కూడా స్పందించారు. భారత్‌కు మద్దతు ఇచ్చిన వారికి ఆయన తన సోషల్ మీడియా పోస్టులో కృతజ్ఞతలు తెలిపారు. ఏడోసారి మానవ హక్కుల మండలికి ఎన్నికైనట్లు ఆయన పేర్కొన్నారు. తమ పదవీకాలంలో మానవ హక్కుల రక్షణ కోసం పాటుపడనున్నట్లు భారత్ చెప్పింది. యూఎన్ మానవ హక్కుల మండలిలో మొత్తం 47 సభ్యదేశాలు ఉన్నాయి.

## కామారెడ్డిలో దారుణ రోడ్డు ప్రమాదం

కామారెడ్డి, అక్టోబర్15: తెలంగాణ రాష్ట్రంలోని కామారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామం స్టేజీ వద్ద జాతీయ రహదారిపై ఈ ఘటన జరిగింది. రాంగ్ రూట్‌లో వచ్చిన టిప్పర్ లారీ, ఎలక్ట్రిక్ స్కూటీని ఢీకొట్టడంతో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృత్యువాతపడ్డారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు కూడా ఉన్నారు. స్థానికుల సమాచారం మేరకు కామారెడ్డి నుండి భిక్కనూరు వైపు వెళ్తున్న స్కూటీని ఎదురుగా రాంగ్ రూట్‌లో దూసుకొచ్చిన టిప్పర్ లారీ ఢీకొట్టింది. స్కూటీపై తాత, తల్లి, ఇద్దరు పిల్లలు ప్రయాణిస్తున్నారని పోలీసులు తెలిపారు. ఘటనాస్థలంలోనే ఆరేళ్ల బాలుడు, తల్లి మృతి చెందగా, తీవ్ర గాయాలతో ఆస్పత్రికి తరలించిన తాత, చిన్నారుడు చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు.

## రైళ్లలో ఆకస్మిక తనిఖీలు ఒక్క రోజే రూ.కోటికి పైగా ఆదాయం




గుంతకల్లురైల్వే, అక్టోబర్15: ప్రస్తుత దీపావళి, ఛాత్ పండుగల సీజన్లో నిర్వహించిన ఆకస్మిక తనిఖీలలో టిక్కెట్లు లేకుండా/సరైన టిక్కెట్లు లేని ప్రయాణికుల నుంచి రికార్డు స్థాయిలో దక్షిణ మధ్య రైల్వే కోటి రూపాయలకు పైగా అపరాధ రుసుము వసూలు చేసి రికార్డు నెలకొల్పింది. దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ ఇతి పాండే ఆదేశాల మేరకు మంగళవారం రైల్వేజోన్ వ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు జరిగాయి. ఈ ప్రత్యేక టికెట్ తనిఖీలలో జోన్ ఒకే రోజు అత్యధికంగా రూ.1.08 కోట్ల రూపాయలను రైల్వే జోన్ సాధించింది. టికెట్ లేని ప్రయాణం లేదా అనధికారికంగా ప్రయాణించిన ప్రయాణీకుల నుంచి మొత్తం 16,105 కేసులను నమోదు చేసి, ఆ మొత్తాన్ని వసూలు చేయబడ్డాయి. మంగళవారం ప్రత్యేక స్క్వాడ్ బృందాలు నిర్వహించిన ఆకస్మిక తనిఖీలలో దక్షిణ మధ్య రైల్వే జోన్ చరిత్రలో ఒకే రోజు ఆదాయం కోటిరూపాయల మైలురాయిని దాటడం ఇదే ప్రథమం. భారతీయ రైల్వే అన్నిజోన్ల కంటే మంగళవారం నిర్వహించిన తనిఖీల్లో ఒక కోటి, ఎనిమిది లక్షల రూపాయలను వసూలు చేయడం రికార్డు. ఈ తనిఖీలలో డివిజన్ల వారిగా వసూలు చేసిన మొత్తం వివరాలు ఇలా ఉన్నాయి. విజయవాడ డివిజన్లో అత్యధికంగా రూ.36.91 లక్షలు, గుంతకల్లు డివిజన్ రూ.28 లక్షలు, సికింద్రాబాద్ డివిజన్ రూ.27.9 లక్షలు, గుంటూరు డివిజన్ రూ.6.46 లక్షలు, హైదరాబాద్ డివిజన్ రూ.4.6 లక్షలు, నాందేడ్ డివిజన్ రూ.4.08 లక్షలు వసూలు చేశారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక..బీజేపీ అభ్యర్థిగా దీపక్ రెడ్డి



హైదరాబాద్, అక్టోబర్13: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి ఎవరన్న ప్రశ్నకు చివరికి తెరపడింది. చాలా రోజులుగా కొనసాగుతున్న ఊహాగానాలకు తెరదిస్తూ, బీజేపీ హైకమాండ్ అధికారికంగా తమ అభ్యర్థిని ప్రకటించింది. పార్టీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్ రెడ్డి ఈ ఎన్నికల్లో కమలం తరఫున బరిలోకి దిగనున్నారు. దీని ద్వారా జూబ్లీహిల్స్ లో పోటీ మరింత ఉత్కంఠభరితంగా మారింది. ఇప్పటికే ఈ స్థానం కోసం పలువురు ప్రముఖ నేతల పేర్లు చర్చలోకి వచ్చాయి. వీరపనేని పద్మ, విక్రమ్ గౌడ్, జూటూరు కీర్తిరెడ్డి వంటి నాయకులు ఈ సీటు కోసం ఆసక్తి చూపారు. అయితే, పార్టీ అంతర్గత చర్చలు, స్థానిక సమీకరణాలు, అభ్యర్థి సామాజిక నేపథ్యం, ప్రజాదరణ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత లంకల దీపక్ రెడ్డినే ఫైనల్ చేశారు. పార్టీ నిర్ణయం ప్రకారం, దీపక్ రెడ్డి ప్రాతినిధ్యం వహించే బీజేపీ, ఈ ఉప ఎన్నికల్లో బలమైన పోరాటాన్ని ఇవ్వనుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇక బీఆర్ఎస్ నుంచి దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ సతీమణి సునీత, కాంగ్రెస్ నుంచి నవీన్ యాదవ్ పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. మూడు పార్టీలు అభ్యర్థులను ప్రకటించటంతో ప్రచారం ఉపందుకోనుంది.

## రాజస్థాన్ బస్సు ప్రమాదంలో 20కి చేరిన మృతుల సంఖ్య



జైసల్మేర్, అక్టోబర్15: రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో ఓ బస్సులో ఆకస్మిక మంటలు ఏర్పడ్డాయి. ఈ ప్రమాద ఘటనలో 12 మంది సజీవదహనం కాగా..ఇప్పుడు మృతులు సంఖ్య 20కు చేరింది. జోధ్‌పూర్ వెళ్లే హైవేపై మధ్యాహ్నం ఓ ప్రైవేట్ బస్సులో హఠాత్తుగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాద ఘటనలో 20 మంది మృతి చెందడంతో పాటు మరో 17 మంది తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం జరుగుతున్న సమయంలో ఆ బస్సులో దాదాపుగా 55 మంది ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అయితే బస్సులో మంటలు వచ్చిన వెంటనే అందులో ఉన్నవారిని కాపాడటానికి ఆ డ్రైవర్ ప్రయత్నించాడు. కానీ అప్పటికే కొందరు ఆ మంటల్లో సజీవ దహనం అయ్యారు. బస్సు నిర్వహణలో ఏవైనా లోపాలు ఉన్నాయా? మరికొందరు తీవ్రంగా గాయపడటంతో వెంటనేవారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అయితే ఈ ప్రమాదంలో ఇంకా మృతులసంఖ్య పెరిగే అవకాశంఉన్నట్లు తెలుస్తోంది. ప్రమాదం జరిగిన వెంటనే 10నుంచి 15 మంది గాయపడినట్లు అనుకున్నారు. కానీ కొన్నినిమిషాల వ్యవధిలోనే మరణాలు పెరిగాయి. అయితే ఈ మంటలు సడెన్‌గా బస్సులో ఎందుకు వచ్చాయనే విషయంపై ఇంకా క్లారిటీ లేదు. బస్సు నిర్వహణలో ఏవైనా లోపాలు ఉన్నాయా? లేకపోతే సాంకేతిక సమస్యలా? అనే కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. పండుగ సమయంలో సాధారణంగా ప్రయాణాలు ఎక్కువగా చేస్తుంటారు.

## విలువైన బిట్‌కాయిన్ సీజ్ చేసిన అమెరికా




వాషింగ్టన్, అక్టోబర్15: ఇటీవల, అమెరికా న్యాయ శాఖ (డీవీరి) అత్యంత పెద్ద పరిమాణంలో బిట్‌కాయిన్‌ను సీజ్ చేసింది. ఈ సీజ్ రూ. 127,271 సుమారుగా 15 బిలియన్ డాలర్లు విలువైనది. సుమారు 14 బిలియన్ల డాలర్ల విలువైన బిట్‌కాయిన్ ను అమెరికా ప్రభుత్వం సీజ్ చేసింది. ఈ కేసులో కంబోడియాకు చెందిన ప్రిన్స్ గ్రూపు వ్యాపారవేత్తపై అభియోగాలు నమోదు చేశారు. క్రిప్టోకరెన్సీ స్కామ్‌కు సూత్రధారిగా వ్యవహరించినట్లు అమెరికా ఆరోపించింది. యూకే, కంబోడియా జాతీయుడు చెన్ జీపై న్యూయార్క్ కోర్టులో అభియోగాలు మోపారు. బిట్‌కాయిన్ బిజినెస్ ద్వారా మనీల్యాండరింగ్‌కు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. విలువైనబిట్‌కాయిన్ సీజ్ చేసిన అమెరికా విలువైన బిట్‌కాయిన్ సీజ్ చేసిన అమెరికా వాస్తవానికి అమెరికా, బ్రిటన్ దేశాలు చెన్‌కు వ్యాపార అనుమతులు ఇచ్చింది. కానీ అతనికి చెందిన ఆస్తులను సీజ్ చేసినట్లు యూకే ప్రభుత్వం చెప్పింది. లండన్‌లో ఉన్న 19 ప్రాపర్టీలను సీజ్ చేసింది. వాటి విలువ సుమారు 133 మిలియన్ల డాలర్లు ఉంటుంది. క్రిప్టో చరిత్రలో ఇదో పెద్ద ఆర్థిక నేరమని అమెరికా ప్రాసిక్యూటర్లు తెలిపారు. ఇంత భారీ స్థాయిలో బిట్‌కాయిన్‌ను సీజ్ చేయడం ఇదే మొదటిసారి అని పేర్కొన్నారు. ప్రస్తుతం చెన్ పరారీలో ఉన్నారు. అయితే సైబర్ ఫ్రాడ్ క్రైంలో సూత్రధారి అయిన అతనిపై అమెరికా నిఘా పెట్టింది.

## జట్టులో కీలక బౌలర్ కుల్దీప్: గిల్



న్యూఢిల్లీ, అక్టోబర్15: టీమిండియా ఇటీవల వెస్టిండీస్‌తో రెండు టెస్టుల సిరీస్‌లో అద్భుతమైన ప్రదర్శనతో సర్వత్రా ప్రశంసలు పొందింది. భారత్ 20తేడాతో క్లీన్‌స్వీప్ సాధించడం క్రికెట్ అభిమానులను ఉత్సాహపరిచింది. ఈ విజయంతో భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ జట్టు సభ్యుల నైపుణ్యాలను గుర్తుచేసుకోవడం జరిగింది. మ్యాచ్ అనంతరం ఆయన చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్ గా మారాయి. గిల్ జస్ప్రీత్ బుమ్రా కంటే, మణికట్టు స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ తమ జట్టు ప్రధాన అస్త్రంగా ఉన్నారని తెలిపారు. పిచ్ ఎలాంటిదైనా, కుల్దీప్ యాదవ్ మ్యాచ్‌ను మలుపు తిప్పగల సత్తా ఉన్నాడని గిల్ కొనియాడారు. రెండోటెస్టు ఢిల్లీలోని అరుణ్‌జైట్లీ స్టేడియంలో జరిగింది. ఈ మ్యాచ్‌లో భారత్ 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. కెప్టెన్ గిల్‌కు ఇది తొలి సిరీస్ విజయం కావడం, అతని నాయకత్వ నైపుణ్యాన్ని నిరూపిస్తోంది. ఈ ఫలితాలు కేవలం వ్యక్తిగత సిరీస్ మొత్తం సమయంలో, బుమ్రాకేవలం 7వికెట్లు మాత్రమే తీసినప్పటికీ, కుల్దీప్ యాదవ్ 12 వికెట్లతో అగ్రస్థానంలో నిలిచాడు. ఈ ఫలితాలు కేవలం వ్యక్తిగత నైపుణ్యం కాకుండా జట్టువ్యూహం, సమన్వయం, పిచ్ పరిస్థితులను అర్థంచేసుకోవడంలో కీలకతను చూపుతున్నాయి. అదనపు ఆల్‌రౌండర్‌ను తీసుకోవాల్సి వచ్చినప్పుడు విజయం అనంతరం గిల్ మాట్లాడుతూ కుల్దీప్ ప్రదర్శన పట్ల నేను చాలా సంతోషంగా ఉన్నాను. అతడు ఎల్లప్పుడూ మాకు వికెట్లు తీసిపెట్టే కీలక బౌలర్. ఎలాంటి పరిస్థితుల్లోనైనా, ఎలాంటి పిచ్‌పై నైనా కుల్దీప్ లాంటి మణికట్టు స్పిన్నర్‌ను ఆడించాలనిపిస్తుంది"అని చెప్పాడు. అయితే, కొన్నిసార్లు అదనపు ఆల్‌రౌండర్‌ను తీసుకోవాల్సి వచ్చినప్పుడు అతడిని పక్కనపెట్టాల్సి వస్తుందని గిల్ వివరించాడు. పిచ్‌తో సంబంధం లేకుండా మమ్మల్నిమ్యాచ్‌లో నిలిపే బౌలర్ కుల్దీప్"అని గిల్ ప్రశంసలతో ముంచెత్తాడు. ఢిల్లీ టెస్టులో కుల్దీప్‌యాదవ్ అద్భుత ప్రదర్శనచేశాడు. తొలిఇన్నింగ్స్‌లోఐదు వికెట్ల ఘనతతో సహామ్యాచ్ మొత్తంలో 8వికెట్లు పడగొట్టి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును అందుకున్నాడు. అతని ప్రదర్శన సిరీస్ విజయంలో పోషించింది.

## దీపిక పదుకొనే కు స్మృతి కౌంటర్



న్యూఢిల్లీ, అక్టోబర్15: బాలీవుడ్ నటి దీపికా పదుకొనే ఇటీవల తన ఇంటర్వ్యూలో ప్రతిపాదించిన రోజుకు 8 గంటల పని చాలు, దాని మించిన పని మానసిక ఒత్తిడికి దారితీస్తుంది"అనే వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విస్తృత చర్చకు దారితీశాయి. ఈ వ్యాఖ్యలపై పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు స్పందిస్తున్నారు. తాజాగా కేంద్ర మాజీ మంత్రి, ప్రముఖ నటి స్మృతి ఇరానీ కూడా దీపిక వ్యాఖ్యలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం స్మృతి ఇరానీ దాదాపు 20 ఏళ్ల తర్వాత తిరిగి టెలివిజన్ తెరపైకి రానున్నారు. ఒకప్పుడు దేశవ్యాప్తంగా హిట్ అయిన సీరియల్ క్యోంకీ సాస్ భీ కభీ బహూ థీ ఇప్పుడు సీక్వెల్ రూపంలో వస్తోంది. ఇందులో స్మృతి మళ్లీ ప్రధాన పాత్రలో కనిపించబోతున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఆమె, దీపిక ప్రతిపాదించిన 8 గంటల పని విధానంపై తన అభిప్రాయాన్ని వెల్లడించారు. ఇది పూర్తిగా దీపిక పదుకొనే వ్యక్తిగత విషయం. కానీ నటులు నిర్మాతల బాగోగులు కూడా చూసుకోవాలి. కొన్ని వివాదాలు కేవలం సంచలనం కోసం సృష్టిస్తారు. అటువంటి విషయాలలో పాల్గొనేంత అమాయకురాలిని కాదు నేను. నష్టం రాకుండా చూసుకోవడం నటులుగా మా బాధ్యత కానీ నిర్మాతలను చూసుకోవాలి, వాళ్లకు నష్టం రాకుండా చూసుకోవడం నటులుగా మా బాధ్యత. ఈ రోజు పని చేయాలని నాకు అనిపించడం లేదని చెప్పడం వృత్తిపరంగా ఆమోదయోగ్యం కాదు. సీరియల్స్ చేస్తున్నప్పుడే రెండుసార్లు నేను గర్భం దాల్చాను. అప్పుడు కూడా పని చేసాను. ఒక్క రోజు మనం రాకపోతే 120 మందికి ఆ రోజు చెక్కు అందదు. అది 120 కుటుంబాలకు అన్యాయం అవుతుంది. నటిగా ఉండటం, రాజకీయాల్లో ఉండటం, తల్లిగా ఉండటం అనేవి నా ఛాయిస్. దానిపై బాధ్యత నాదే. అదే సమయంలో నటులుగా మనం చేసే పనిపై నిబద్ధత కూడా ఉండాలి అంటూ ఇన్ డైరెక్టుగా దీపిక కు కౌంటర్ ఇచ్చారు స్మృతి. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత స్మృతి ఇరానీ బుల్లితెరపైకి పునరాగమనం చేసిన సంగతి తెలిసిందే.

## కల తప్పిన అమెరికా పాస్‌పోర్ట్




న్యూఢిల్లీ, అక్టోబర్15: గత కొన్ని దశాబ్దాలుగా ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన పాస్‌పోర్ట్ గాగుర్తింపు పొందిన అమెరికా పాస్‌పోర్ట్, 2025 హెన్లీ పాస్‌పోర్ట్ ఇండెక్స్‌లో తొలిసారి టాప్ 10 లో నుంచి వెనక్కి పడ్డింది. ప్రస్తుతం ఇది 12వ స్థానంలో నిలిచింది. సింగపూర్ అగ్రస్థానంలో కొనసాగుతూ, ఆసియా దేశాల ఆధిపత్యం పెరుగుతోంది. అమెరికా పౌరులు 227 దేశాల్లో 180 దేశాలకు వీసారహిత లేదా వీసాఆన్ అరైవల్ లో ప్రయాణించవచ్చు. అమెరికా పాస్‌పోర్ట్ శక్తి తగ్గడానికి కారణంగా, అనేక దేశాల్లో వీసా విధానాల్లో మార్పులు, ఓపెన్‌నెస్ గ్యాప్ ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయి. బ్రెజిల్, చైనా, పాపువాన్యూగినియా, మయన్మార్, సోమాలియా, వియత్నాం వంటి దేశాలు పౌరులకు వీసా సౌకర్యాన్ని తగ్గించాయి. ఇదే కారణంగా అమెరికా పాస్‌పోర్ట్ ప్రభావం తగ్గినట్లుగా హెన్లీ అండ్ పార్టనర్స్ పేర్కొన్నాయి. దీని వ్యతిరేకంగా, చైనా వేగంగా వీసారహితఒప్పందాలనుపెంచి, పాస్పోర్ట్ శక్తిని బలోపేతం చేసుకుంది. 2015లో 94వ స్థానంలో ఉన్న చైనా ఇప్పుడు 64వ స్థానంలో ఉంది. 76 దేశాలకు వీసారహిత ప్రవేశం అందించగలదు. దీంతో, అమెరికా పాస్‌పోర్ట్ బలం తగ్గడం, ద్వంద్వ పౌరసత్వం కోసం దరఖాస్తులు పెరుగుతున్న దిశలో సూచనగా ఉంది. భారత దేశానికి వస్తే, 2025 అక్టోబర్‌లో హెన్లీ పాస్‌పోర్ట్ ఇండెక్స్‌లో 85వస్థానంలో ఉంది. జూలై 2025 లో ఇది 77వ స్థానంలో ఉండగా, ఇటీవల 8 స్థానాలు వెనక్కి పోయింది. భారతీయ పాస్‌పోర్ట్ హోల్డర్లు 57 గమ్యస్థానాలకు వీసారహిత లేదా వీసాఆన్‌అరైవల్ యాక్సెస్ కలిగి ఉన్నారు. వారి దరఖాస్తులను ప్రాసెస్ చేస్తుందని చెబుతున్నారు. షట్‌డౌన్ వల్ల నెలకొన్న తాజా పరిస్థితిపై స్పందించిన భారత్‌లోని అమెరికా దౌత్య కార్యాలయం. కోసం మరికొన్ని రోజులు ఎదురుచూడక తప్పదు. హెచ్1బీ, ఉద్యోగ ఆధారిత గ్రీన్‌కార్డ్ లబ్ధిదారుల్లో భారతీయులే అత్యధికంగా ఉన్నారు. కాబట్టి భారత సంతంతి వారికి ఇది పెద్ద దెబ్బే అని నిపుణులు అంటున్నారు. మెరికాతో పాటు విదేశాల్లోని దౌత్య కార్యాలయాల్లో పరిస్థితి సహకరించినంత వరకు ప్రాసెస్ జరుగతుందని పేర్కొంది. అయితే ట్విట్టర్‌లో మాత్రం అప్‌డేట్లు ఉండవని వెల్లడించింది.




వార్త
న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి




DOWNLOAD